నేడు యువ వికాసం దరఖాస్తులను వార్డు కార్యాలయంలో అందజేయాలి

తాసీల్దార్ వీరబాయి

అంబర్ పేట, ఏప్రిల్ 19 : అంబర్ పేట మండల కార్యాలయం పరిధిలో రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న వారు ఆన్ లైన్ దరఖాస్తులను ఈనెల 30వ తేది లోగా వార్డు కార్యాలయాల్లో అందజేయాలని తాసీల్దార్ వీరాబాయి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయంకోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఈ పథకం కోసం మండలం కార్యాలయం పరిధిలో మీసేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తు చేసిన వారిలో కొందరు ఆయా దరఖాస్తు పత్రాలను వార్డు కార్యాలయంలో అందజేయడం లేదని తాసీల్దార్ పేర్కొన్నారు. ఎవరైతే సమర్పించని వారు ఉన్నారో వారు అవసరమైన పత్రాలతో నేడు ఆయా కేంద్రాలకు వెళ్లి అందజేయాలని అన్నారు.

ఎర్రగడ్డ ప్రభుత్వ ఆసుపత్రి సందర్శన

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, ఏప్రిల్ 29 : హైదరాబాద్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ జావేద్ పాషా ఆదేశాల మేరకు ఎర్రగడ్డ మానసిక ప్రభుత్వ ఆసుపత్రిని ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. మానసిక రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలు, భోజన వసతుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మహిళ, పురుషుల వార్డులను సందర్శించి చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. భోజన సదుపాయానికి సంబంధించిన కూరగాయలు, వంటగదిని పరిశీలించారు. సంస్థ సభ్యులు సత్యనారాయణ రాజు, డిఫెన్స్ అడ్వకేట్ డి.అనంతరఘు, జి.అరుణ్‌కుమార్, లీగల్ వాలీంటర్లు లక్ష్మి సౌజన్య, ఉత్తమ్‌కుమార్ సందర్శించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. అనిత.ఆర్. డా.రమేశ్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది

పూల్‌బాగ్‌లో ఫ్లాట్లనుంచి అక్రమణదారుల ఖాళీ

పూల్‌బాగ్‌లో ఫ్లాట్లనుంచి అక్రమణదారులను ఖాళీ చేయిస్తున్న నాంపల్లి తాసీల్దార్ ప్రేమ్‌కుమార్

అబిడ్స్, ఏప్రిల్ 29 : నాంపల్లి తాసీల్దార్ కార్యాలయం పరిధిలోని పూల్‌బాగ్ జేఎన్ఎన్‌యూఆర్ఎం హౌసిజింగ్ కాలనీలో అక్రమించిన 33 ప్లాట్లను తాసీల్దార్ సిబ్బంది ద్వారా ఖాళీ చేయించి సీజ్ చేశారు. పూల్‌బాగ్ జేఎన్ఎన్‌యూఆర్ఎం హౌసింగ్ కాలనీలో మొత్తం 608 ప్లాట్లను నిర్మించగా, వాటిలో 33 ప్లాట్లను ఆక్రమణదారులు ఆక్రమించినట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. నాంపల్లి తాసీల్దార్ ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో కలిసి ప్లాట్లను ఖాళీ చేయించి సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి నయాబ్ తాసీల్దార్ విశ్వేశ్వర్, గిర్దావార్ అశ్విన్ కుమార్, అధికారులు నరేశ్, శేషు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జియాగూడ బైపాస్ రోడ్డు పూర్తయ్యేనా?

జియాగూడ బైపాస్ రోడ్డులో ఓ వైపు వాహనాలు పార్కింగ్ చేయగా, మరో వైపు ప్రయాణికుల రకపోకలు

- ఉన్న రోడ్డును తవ్వి అభివృద్ధి పనులు
- రెండేండ్లైనా ముందుకు సాగని వైనం
- అవస్థలు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

జియాగూడ, ఏప్రిల్ 29 : జియాగూడ వందఫీట్ల బైపాస్ రోడ్డు రూ. 26 కోట్ల వ్యయంతో పురానాపూల్ నుంచి రాంసింగ్‌పురా వరకు జియాగూడ మూసీని అనుకుని నిర్మాణం చేపట్టారు. అధికారులు నిర్లక్ష్యం వల్ల రోడ్డు పనులు ముందుకు సాగడం లేదు. దీంతో వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. అంతేగాక జిగూడ కబేళాకు వచ్చేవారితో ఇక్కడ రద్దీ ఎక్కువగా ఉండటంతో స్థానికులు నరకయాతన అనుభవిస్తున్నారు. అయినా అధికారులు పట్టించు కోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రి వేళలో గుర్తుతెలియని వ్యక్తులు వ్యర్థాలను తీసుకువచ్చి రోడ్డు పక్కన పడేస్తున్నారని దీంతో ముక్కుపుటలదిరే దుర్వాసతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తెలిపారు.

పనులు మొదలు పెట్టి రెండేండ్లు ..

జియాగూడ వందఫీట్ల బైపాస్ రోడ్డు పనులు మొదలు పెట్టి రెండేండ్లు అవుతున్నా పూర్తి కాకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ప్రయాణికులు ఒక్క రూట్ నుంచే రాకపోకలు కొనసాగిస్తుండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ రహదారిలో 100 ఫీట్ల బైపాస్ రోడ్డు మీదుగా 2.5 కిలోమీటర్ల పోడవున 1200 డయా సామర్థ్యం గల భారీ సీవరేజీ పైప్‌లైను నిర్మాణ పనులు కోనసాగుతున్నాయని అన్నారు. రెండు సంవత్సరాల నుంచి పనులు జరుగుతున్న ప్పటికీ పనులు పూర్తి కాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

పైప్‌లైన్ నిర్మాణ పనులు పూర్తి అయినా..

పైల్‌లైన్ పనులు నిర్మాణం పనులు పూర్తి అయిన ప్పటికీ రోడ్డుపనులు ప్రరంభించకపోవడం దుర్మార్గమైన చర్యగా స్థానికులు అభివర్ణించారు. రోజుకు వేలాది వాహనాలు ఈ రోడ్డుగుండా ప్రారంభిస్తాయని దీంతో వాహనాల రద్దీతో ట్రాఫిక్ జామ్‌ఏర్పడి మేకల మండీకి వచ్చేవారు ఇబ్బందులు పడుతున్నారని పలువురు తెలిపారు.పైపులైన్ పనులు పూర్తిఅయి నిరుపయోగంగా ఉండడంతో మేకల మండికి వచ్చే భారీ వాహనాలు పార్కిగ్ చేస్తున్నారని దీంతో ఓకే వైపు ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుం డటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అంతేగాక రహారారిలో చెత్త డంపింగ్ యార్డ్‌కు వచ్చే ట్రక్కులతో గంటల తరబడి వాహనాలు నిలిచే ఉంటాయని అన్నారు. రెండేండ్ల క్రితం ప్రారంభించిన పనులు దాదాపు పూర్తి కావచ్చాయని అన్నారు. రోడ్డు తవ్విన చోట వీడీసీసీ రోడ్డు నిర్మాణానికి జీహెచ్ఎంసీకి సుమారు రూ. 6.5 కోట్ల నిధులు చెల్లించామని ప్రాజెక్ట్ అధికారులు వెల్లడించారు. జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యంతో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు

గోల్నాక, ఏప్రిల్ 29: స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని అంబర్ పేట డివిజన్ కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్ తెలిపారు. మంగళవారం డివిజన్ పరిధిలోని పటేల్ బాడలో ఆయన పాదయాత్ర నిర్వహించి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా బస్తీలో పేరుకు పోయిన చెత్త వ్యర్థాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తేవడంతో వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి ఎప్పటికప్పుడు వ్యర్థాలు శుభ్రం చేయించాలని ఆదేశించారు.

పటేల్ బాడలో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్

కులాంతర వివాహాలను ప్రోత్సహించాలి

రవీంద్ర భారతి ఏప్రిల్ 29 : రాష్ట్రంలో కులంతర వివాహాలను ప్రోత్సహించాలని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తోడ్పాటు అందించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంపీ ఆర్ కృష్ణయ్య అన్నారు .బీసీలంతా ఐకమత్యంతో ఉంటేనే రాజ్యాధికారం సాధించగలుగుతారని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన తెలిపారు. తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో మ్యారేజ్ బ్యూరో రత్న అవార్డులను ప్రధాన ఉత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ ఆర్ కృష్ణయ్య, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముటాగోపాల్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి హనుమంతరావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ... బీసీలంతా ఐక్యమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ పాఠశాల కళాశాలలో మోజులో పడకుండా బీసీలంతా ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకులాలలో విద్యను అభ్యసించి మహోన్నతులుగా ఎదగాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించాలన్నారు. బీసీలందరూ రాజకీయాల్లో ఎదగాలంటే బీసీలను గెలిపించుకోవాలని అయన కోరారు. బీసీలంతా ఏకమై కుల గణన కోసం పోరాటం చేసి, 42 శాతం రిజర్వేషన్లు చట్ట బద్ధత అయ్యేంతవరకు పోరాటం చేస్తేనే బీసీ లకురాజ్యాధికారందక్కుతుందన్నారు.

శుభం మ్యారేజ్ బ్యూరో నాల్గో వార్షికోత్సవ అని పురస్కరించుకొని వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికిపురస్కారాలను ప్రదానం చేశారు. పి. భాగ్యలక్ష్మి, అయిలి రవీందర్ గౌడ్, పూస శివతేజ గంగపుత్ర, మాల్గారి శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ ఆలయ వార్షికోత్సవానికి రండి

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న జైస్వాల్‌గార్డెన్ ప్రతినిధులు

అంబర్‌పేట, ఏప్రిల్ 29: గోల్నాక డివిజన్ జైస్వాల్‌గార్డెన్‌లో గల శ్రీ మైసమ్మ దేవాలయం పదో వార్షికోత్సవాన్ని ఈ నెల 30వ తేదీ బుధవారం నిర్వహిస్తున్నట్లు శ్రీమైసమ్మ దేవాలయం కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు కమిటీ చైర్మన్‌లు ఎన్.రమేశ్‌గౌడ్, ఎచ్.బి వల్లభ్, అధ్యక్షుడు సి.యాదవరెడ్డి, ప్రధాన కార్యదర్శి సి.హెచ్. ఇంద్రసేనయాదవ్, కోశాధికారి పి.వెంకటేశ్‌గౌడ్, ఉపాధ్యక్షుడు కె.దిలీప్‌గౌడ్, సాంస్కృతిక కార్యదర్శి పి.శ్రీహరిచారి, ప్రధాన కార్యదర్శి ఎన్. స్వామిగౌడ్, కోశాధికారి జి.రాములుయాదవ్, ఉపాధ్యక్షుడు పి.కృష్ణ, సంయుక్త కార్యదర్శి ఎ.సత్యనారాయణ, సాంస్కృతిక కార్యదర్శి ఎం.ప్రవీణ్‌కుమార్, ముఖ్య సలహాదారులు జి.ప్రసన్నాంజనేయులు, జి.సురేందర్, ఎ.రామాగౌడ్, బి.మధుసూదనాచారి, అడ్వకేట్ బాలకృష్ణయాదవ్ తదితరులు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను కలిసి ఆహ్వానపత్రికను అందజేసి ఆహ్వానించారు.

అంకిత భావంతో పనిచేసినప్పుడే గుర్తింపు

విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసినప్పుడే ప్రజల్లో గుర్తింపు ఉంటుందని ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ సంపత్‌కుమార్ అన్నారు. కాచిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేసిన అబ్దుల్ గఫార్ ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా కాచిగూడ ట్రాఫిక్ సీఐ ఏ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గఫార్‌ను శనివారం కాచిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో సన్మానించి, వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కె.శ్రీకాంత్, ఏఎస్ఐ అనిల్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

– కాచిగూడ, ఏప్రిల్ 29

కెప్టెన్ వరప్రసాద్ బాబు ఉద్యోగ విరమణ వీడ్కోలు


కెప్టెన్ వరప్రసాద్ బాబును సత్కరిస్తున్న తెలంగాణ మేధావుల ఫోరం చైర్మన్ డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్

అబిడ్స్, ఏప్రిల్ 29 : విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషిచేసి ప్రఖ్యాతి పొందిన జీవితంలో ఉద్యోగ విరమణ తప్పనిసరి అని తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షుడడు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ అన్నారు. మంగళవారం అప్జల్‌గంజ్ లోని నయాపూల్ సమీపానగల గవర్నమెంట్ సిటీ కళాశాలలో ఎన్సీసి ఆఫీసర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కెప్టెన్ వరప్రసాద్ బాబు ఉద్యోగ విరమణ వీడ్కోలు సందర్భంగా కళాశాల సమావేశ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. కెప్టెన్ వరప్రసాద్ సైన్స్ కళాశాల, సిటీ కళాశాలలో 35 సంవత్సరాలుగా వారు క్రీడారంగంలో కళాశాల విద్యార్థులకు ప్రభుత్వ రంగంలో పథకాలు ప్రశంసా పత్రాలు అవార్డులు వచ్చేటట్లు కృషి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్, ఢిల్లీ శివకుమార్ లను శాలువా, ప్రశంసా పత్రం, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి అభినందించారు.

శ్యామ్‌రావుకు ఉగాది శ్రమశక్తి అవార్డు

శ్యామ్‌రావుముదిరాజును సత్కరిస్తున్న అతిథులు

అబిడ్స్,ఏప్రిల్ 29 : పాతబస్తీ సంక్షేమం, అభివృద్ధి కొరకు 25 సంవత్సరాలుగా నిరంతరం కృషి చేస్తున్న ఛత్రినాక ఉప్పుగూడ నివాసి, కాశమొని శ్యామ్‌రావుముదిరాజ్‌కు ఉగాది శ్రమశక్తి అవార్డు 2025ను ప్రదానం చేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ నాయకులు పల్లె లక్ష్మణ్‌గౌడ్, తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణముదిరాజ్ మంగళవారం రవీంద్రభారతిలో తెలంగాణ మ్యారేజ్ బ్యూరో దియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాలుగో వార్షికోత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో ప్రజా సంక్షేమంపై కృషి చేసిన వారికి అవార్డులు ప్రదానం చేశారు. సంస్థ అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్వాన్ డివిజన్ నాయకులు బి. సూర్య, సంఘ సేవకుడు జి.వేణుగోపాల్ పాల్గొని శామ్‌రావ్ ముదిరాజ్‌ను అభినందించారు.

వర్షాకాలంలోగా పనులు పూర్తి చేయండి

సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్న యాకుత్ పుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్

చార్మినార్, ఏప్రిల్ 29: నియోజకవర్గం లో కొనసాగుతున్న నాలా అభివృద్ధి పనులను వర్షాకాలంలోగా పూర్తి చేయాలని యాకుత్ పుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం చార్మినార్ జోనల్ కమిషనర్ కార్యాలయం లో నియోజకవర్గం కార్పొరేటర్ లతో కలిసి జీహెచ్ఎంసీ అధికారులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం లోని గంగానగర్ నాలాతోపాటు వరద నీటి కాలువల అభివృద్ధి పనులు నెమ్మదించాయని అధికారులకు సూచించారు. మరో కొద్ది రోజుల్లో వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు, అధికారులు పాల్గొన్నారు.

యాదవ సంఘం స్థలం జోలికి వస్తే ఖబడ్దార్

కార్వాన్, ఏప్రిల్ 29 : కార్వాన్ యాదవ సంఘం స్థలం జోలికి ఎవరు వచ్చిన తగిన రీతి లో జవాబు చెబుతామని కార్వాన్ యాదవ సంఘం అధ్యక్షుడు బోడి అశోక్‌కుమార్‌యాదవ్ అన్నారు. కార్వాన్ యాదవ సంఘం భవనంగా ఉన్న శ్రీ క్రిష్ణ భవన్ పక్కన యాదవ సంఘంకు 30 ఏండ్ల క్రితం ప్రభుత్వం కేటాయించిన స్థలానికి గతంలోనే కార్వాన్ యాదవ సంఘం ప్రతినిధులు ప్రహరీని నిర్మించి గేటును ఏర్పాటు చేసి తమ ఆధీనంలో ఉంచుకున్నారు. ఇదిలా ఉండగా ఈ స్థలం పై కన్నేసిన కొందరు స్థానిక రౌడీలు, భూ కబ్జాదారులు స్థలం తమదంటూ నకిలీ పత్రాలు సృష్టించి వివాదాస్పదం చేస్తున్నారు. లో భాగంగా ఈ స్థలం నంబరుపై కరెంటు మీటర్ పొందేందుకు దరఖాస్తు చేసుకున్నారు. విషయం తెలుసుకున్న కార్వాన్ యాదవ సంఘం ప్రతినిధులు కార్వాన్ డివిజన్ కార్పొరేటర్ ఎం. స్వామి యాదవ్‌తో కలిసి ట్రాన్స్‌కో ఉన్నతాధికారులను కలిసి తమకు చెందిన స్థలం పై ఇతరులు కరెంట్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకోవడం పై ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన ట్రాన్స్‌కో అధికారులు యాదవ సంఘం స్థలంపై వచ్చిన దరఖాస్తును తిరస్కరిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేటర్ స్వామియాదవ్, బోడి అశోక్ యాదవ్‌లు మాట్లాడుతూ.. తమకు గత ప్రభుత్వం 30 ఏండ్ల క్రితం స్థలం కేటాయించిందని తెలిపారు.

స్టేట్ రిసోర్స్ పర్సన్ గా డాక్టర్ విజయభాస్కర్

కాచిగూడ, ఏప్రిల్ 29: హైదరాబాద్ జిల్లా స్కూల్ అసిస్టెంట్(తెలుగు)డాక్టర్ ఎస్. విజయ భాస్కర్ స్టేట్ రిసోర్స్‌పర్సన్‌గా ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్రం లోని 33 జిల్లాలలో భాషా పండితులు, స్కూల్ అసిస్టెంట్‌లు వచ్చే విద్యా సంవత్సరం నుంచి వినూత్న పద్ధతిలో బోధించడానికి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా శిక్షణ ఇవ్వడానికి 10 మంది తెలుగు లో రిసోర్స్ పర్సన్‌లను ఎంపిక చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతగా కృషి చేస్తానని విజయభాస్కర్ వెల్లడించారు.

కార్మిక దినోత్సవం

నియోజకవర్గం లో కార్మికుల సంఘటిత శక్తిని చాటేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నామని చంద్రాయణ గుట్ట బీఆర్ఎస్ నాయకులు ఆకుల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం అయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. పార్టీ ఆదేశాల మేరకు మే డే కార్మిక దినోత్సవన్ని పెద్ద ఎత్తున నిర్వహించడానికి సమన్వయంగా పని చేస్తున్నామని తెలిపారు. అన్ని వర్గాల కార్మికులను భాగస్వాములను చేస్తూ వేడుకలను నిర్వహించనున్నామని ఆయన తెలిపారు.

– చార్మినార్, ఏప్రిల్ 29

డ్రైవర్ ఆత్మహత్య

కాచిగూడ, ఏప్రిల్ 29: కర్ణాటక సంపర్క్ క్రాంతి రైలు కింద పడి ఓ డ్రైవర్ ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మైలార్ దేవ్ పల్లి ప్రాంతానికి చెందిన హనుమంతు కుమారుడు మలిగే పృథ్వీరాజ్ (21) డ్రైవర్. మంగళవారం శివరాంపల్లి–ఫలక్నామా రైల్వే స్టేషన్ మధ్య కర్ణాటక సంపర్క్ క్రాంతి రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘనాస్థలం చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా దావాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్.సీ. సమ్మయ్య తెలిపారు.

అంబర్‌పేటలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

అంబర్‌పేట, ఏప్రిల్ 29: అంబర్‌పేట శ్రీరమణ చౌరస్తాలో మాజీ ఎంపీ వి.హనుమంతరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని మంగళవారం సాయంత్రం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. డాక్టర్ బాబా సాహెబ్ విగ్రహాన్ని అంబర్‌పేట చౌరస్తాలో కాంగ్రెస్ నుంచి అనేక పదవులు పొంది అఖిల భారత ఎంపీల ఫోరం అధ్యక్షుడుగా చేసిన హనుమంతరావు నాయకత్వంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకన్నామన్నారు. వీహెచ్ అడిగిన విధంగా అంబర్‌పేట ఛే నెంబర్ చౌరస్తాలో జ్యోతిబాపూలే ఆడిటోరియం నిర్మాణం పై సమీక్ష నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, హైదరాబాద్ ఇన్‌చార్జి విష్ణునాథ్, ఎమ్మెల్యే గణేశ్, మాజీ ఎమ్మెల్సీలు కమలాకర్, రాములునాయక్, అంబేద్కర్ వాది జె.బి.రాజు, ముస్తాన్ మాలిక్, చాడ వెంకటరెడ్డి, రాజేశ్ అగర్వాల్, ఇందిర శోభన్, జాజుల శ్రీనివాస్ గౌడ్, అంబర్‌పేట నియోజకవర్గం నాయకులు ఆర్.లక్ష్మణ్‌యాదవ్, శంభుల శ్రీకాంత్‌గౌడ్, పి. నారాయణస్వామి, పులిజగన్, గరిగంటి రమేశ్, జె.సత్తిబాబు, కోటం అనిల్, మోత రోహిత్, సీహెచ్ సుధాకర్, రావుల సుధాకర్, సీహెచ్ మురళీ, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

పహల్గాం మృతుల కుటుంబాలకు సంతాపం

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 29 : జమ్మూ కాశ్మీర్ లోని పహల్ గామ్‌లో ఏప్రిల్ 22న పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు గన్ పార్క్ లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మృతుల కుటుంబాలకు మంగళవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ బీఆర్ఎస్ కార్పొరేటర్లు విజయ్‌కుమార్ గౌడ్, రవీందర్, సింధుజ, జగన్, హేమ, సునీత మాట్లాడుతూ.. పాకిస్తాన్ దేశ ద్రోహులను తక్షణమే మట్టి ఉరితీయాలని అన్నారు. దేశ ప్రధాని ఉగ్రవాదులను అతం చేసి దేశాన్ని రక్షించాలని వారు కోరారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా భారత ప్రభుత్వం ఉగ్రవాదులను ఏరివేయాలని డిమాండ్ చేశారు. కుల మతాలకు అతీతంగా దేశ ప్రజలు ఏకమై తీవ్రవాదాన్ని అంత మొందించేందుకు దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉగ్రవాద దాడుల్లో మరణించిన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలవాలని కోరారు.

ఉగ్రదాడికి నిరసనగా వ్యాపారుల ర్యాలీ

ఉస్మాన్ గంజ్ మార్కెట్‌లో పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా ర్యాలీ నిర్వహించారు. చింతపండు, అల్లం, ఎల్లిగడ్డ, అల్లుగడ్డ వ్యాపార అసోసియేషన్ల ఆధ్వర్యంలో, చేగురి యశ్వంత్ నేతృత్వంలో జరిగిన ఈ ర్యాలీలో దుకాణాలు రెండు గంటల పాటు స్వచ్ఛందంగా మూసివేశారు. సుమారు 200 మంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు చంద్రమోహన్, మధుసూదన్, నరేందర్ గుప్తా, శివకుమార్, గుబ్బ సురేశ్, హమాలీలు పాల్గొన్నారు.

– అబిడ్స్, ఏప్రిల్ 29

ఇండియన్ రెడ్ క్రాస్ బ్రాంచ్‌లో నిరసన

అబిడ్స్, ఏప్రిల్ 29: పహల్‌గావ్‌లో జరిగిన ఉగ్రదాడికి నిరసన తెలియచేస్తూ ఇండియన్ రెడ్‌క్రాస్ హైదరాబాదు బ్రాంచ్‌లో నిరసన తెలిపారు. తీవ్రవాదులపై పోరుకు భారత ప్రభుత్వం తీసుకునే కార్యక్రమాలకు ఇండియన్ రెడ్ క్రాస్ హైదరాబాదు బ్రాంచ్ అన్నీ విధాల సహకరిస్తుందని చైర్మన్ భీమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి, మాజిద్, రియాజ్, నరసింహారెడ్డి, రవికుమార్, కుక్కుళ్ల సోదరులు పాల్గొన్నారు.

నిరసనలో పాల్గొన్న మామిడి భీమ్‌రెడ్డి తదితరులు

పహల్గామ్ ఉగ్రదాడిని నిరసిస్తూ జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి నిర్వహించిన కార్యక్రమంలో జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాకేష్ జైస్వాల్ మాట్లాడుతూ ఉగ్రదాడిని దేశంలోని ప్రతి పౌరుడు ఖండించాలని కోరారు.

– అబిడ్స్, ఏప్రిల్ 29

జిమ్నాస్టిక్స్ ఉచిత శిక్షణ తరగతులు

అబిడ్స్, ఏప్రిల్ 29 : విష్ణునగర్ జిమ్నాస్టిక్స్ ఇన్‌స్టిట్యూట్ అధ్వర్యంలో మాసాబ్ ట్యాంక్ మహావీర్ హాస్పిటల్ ప్రాంతం లోని సీఐబీ క్వార్టర్స్ లోని ఇన్‌స్టిట్యూట్‌లో ఏప్రిల్ 1 నుంచి 45 రోజుల పాటు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ ప్రీ సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో భాగంగా ఇన్‌స్టిట్యూట్ ప్రధాన కార్యదర్శి, కోచ్ బి. బాల్‌రాజ్ జిమ్నాస్టిక్స్‌లో ఆసక్తి ఉ